**పత్రికాప్రకటన** **కాకినాడ, జూన్ 10, 2020.**

కోవిడ్-19 ప్రభావం కారణంగా జిల్లాలో చేపలు అమ్మకందారులు, కొనుగోలుదారులు చేపల మార్కెట్లలో విధిగా జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సూచించారు.

బుధవారం జిల్లా కలక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మత్స్య శాఖ జేడితో జూమ్ యాప్ లో చేపల లోడింగ్ సెంటర్లు, చేపల మార్కెటింగ్ నందు తీసుకోవల్సిన జాగ్రత్త పై సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ చేపల మార్కెట్లలో అమ్మకందారులు, కొనుగోలుదారులు తప్పనిసరిగా మాస్క్ లు ధరించేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన సామాజిక దూరం, మాస్క్ ధరించడం, చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి ముందు జాగ్రత్త చర్యలు పాటించని వారిని మార్కెట్ లో మార్కెట్ లో ప్రవేశం కల్పించకూడదన్నారు. అలాగే ప్రభుత్వ సూచించిన కోవిడ్-19 మార్గదర్శకాలు పాటించని సెంటర్లను తాత్కాలికంగా మూసివేయాలన్నారు. గ్రామ పెద్దలు , మత్స్యకార పెద్దలు తగు చర్యలు తీసుకుని అందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించే విధంగా అవగాహన కల్పించాలని కలక్టర్ మత్స్యశాఖ జేడిని ఆదేశించారు.

ఈ సమావేశంలో మత్స్య శాఖ జేడి పి.కోటేశ్వరరావు , అడిషనల్ ఎస్.పి. , డిఎంహెచ్ఓ మల్లిక్, పోర్టు అధికారి , బోటు యజమానుల ప్రతినిధి వీరబాబు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )